ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

- దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే చిట్టెం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

మక్తల్‌టౌన్, అక్టోబర్ 22: ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయ పండుగ దసరాను కుటుంబ సభ్యులతో కలిసి ఘనం గా జరుపుకోవాలని సూచించారు. ఈ విజయ దశమి నుంచి ప్రతి ఒక్కరికీ విజయాలు చేకూరాలని ఆకాంక్షించారు.

భారీ మెజార్టీతో గెలిపించాలి

- ఎమ్మెల్యే తనయుడు చిట్టెం చాణక్యరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న చిట్టెంచాణక్యరెడ్డి

ఊట్కూర్, అక్టోబర్ 22: మక్తల్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిద్దామని ఎమ్మెల్యే తనయుడు చిట్టెం చాణక్యరెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రం లోని పీఏసీసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి ఇంట్లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ యూత్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్ల పాలనలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడప గడపకు చేరవేయాలన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్‌కుమార్‌గౌడ్, పీఏసీసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అరవింద్‌కుమార్, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్, నాయకులు శివరామరాజు, ఒబేదుర్ రహెమాన్, ఆనంద్ రెడ్డి, తరుణ్, మహేశ్‌రెడ్డి, నాసీర్‌ఖాన్, షమీఉల్లా, శేఖర్‌గౌడ్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బంగారు బతుకమ్మ ఉయ్యాలో..

- ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు
- ఉత్సాహంగా ఆడిపాడిన మహిళలు, చిన్నారులు

మక్తల్ పట్టణంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

మక్తల్ టౌన్, అక్టోబర్ 22: మండలం వ్యాప్తంగా ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు తీరొక్క పూల తో బతుకమ్మలను అందంగా పేర్చి, పసుపు కుంకుమతో గౌరమ్మను చేసి పూజించారు. సాయంత్రం అందగా పేర్చిన బతుకమ్మలతో మహిళలు, చిన్నారులు ప్రధాన కూడళ్లకి చేరుకొని బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ మహిళలు, యువతులు ఉత్సాహంగా ఆడిపాడారు. అనంతరం బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకెళ్లి స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక

బతుకమ్మకు పూజ చేస్తున్న మహిళ

ఊట్కూర్, అక్టోబర్ 22 : బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని మాజీ జెడ్పీటీసీ అరవింద్‌కుమార్, మాజీ సర్పంచ్ భాస్కర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రం లోని లాల్‌బహద్దూర్ నగర్‌లో బతుకమ్మ వేడుకల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. అనంతరం విద్యార్థులు, యువతులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అంత కు ముందు మహిళలు, ప్రజాప్రతినిధులు బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్యగౌడ్, వార్డు సభ్యుడు నర్సింహా రాజ్‌గౌడ్, మహిళలు పాల్గొన్నారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు, అక్టోబర్ 22: మండలం వ్యాప్తంగా ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఇండ్లల్లో పూజలు చేసి సాయంత్రం గ్రామ ప్రధాన వీధుల్లోకి చేరి చిన్నా పెద్దా తేడాలేకుండా బతుకమ్మ పాటలతో ఉత్సాహంగా ఆడిపాడారు. అనంతరం బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకెళ్లి స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు. సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని పట్టణంలోని మల్లాపురం ఆలయంలో, వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయం, నీలకంఠేశ్వరస్వామి ఆలయం, వాల్మీకినగర్, కోట్ల ఆంజనేయస్వామి ఆలయలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపాల వద్ద మహిళలు బతుకమ్మ ఆడారు.

అమరచింతలో..

అమరచింత, అక్టోబర్ 22: మండలంలో ఆదివారం సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. పట్టణం లోని దశమికట్ట వద్దకు మహిళలు బతుకమ్మలతో తరలి వచ్చి బొడ్డెమ్మలు వేస్తూ ఆడిపాడారు. అనంతరం నిర్వహకులు అందంగా బతుకమ్మలను తయారు చేసిన మహిళలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నిర్వా హకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్‌లో బతుకమ్మ ఆడుతున్న యువతులు

అమరచింతలో బతుకమ్మలతో మహిళలు

వైభవంగా వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

- నేడు స్వామివారి కల్యాణోత్సవం

స్వామివారిని గజవాహనంపై ఊరేగిస్తున్న భక్తులు

మక్తల్, అక్టోబర్ 22: మక్తల్ పట్టణం లోని బ్రాహ్మణవాడలోని వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం గజవాహన సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి ఉత్సవమూర్తిని పడమటి ఆంజనేయ స్వామి ఆలయం నుంచి వేంకటేశ్వర స్వామి ఆలయం వరకు పురవీధుల గుండా భక్తి సంకీర్తనల మధ్య గజవాహనంపై ఊరేగించారు.సోమవారం ఉదయం 8గంటలకు లక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త శ్యాంసుందర్ జోషి తెలిపారు. అలాగే ఉదయం 11 గంటలకు స్వామివారి రథోత్సవం, సాయంత్రం 6గంటలకు శమీపూజ, అనంతరం స్వామివారికి పల్లకీసేవ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆల య కమిటీ సభ్యులు గోవిందరావు, విద్యాసాగర్‌రావు, డీవీ.చారి, వేదపం డితులు నరేశ్ ఆచార్య, వెంకటేశ్ ఆచార్య, అర్చకులు వంశీకృష్ణమాచార్య , భక్తులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న శరన్నవరాత్రోత్సవాలు

- అమ్మవారికి ప్రత్యేక పూజలు

అమరచింత, అక్టోబర్ 22: మండలంలో శరన్నవరాత్రోత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఆదివారం అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకృష్ణనగర్ లోని కాళికామాత ఆలయంలో దుర్గామాతకు వేదపండితులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన హోమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ ప్రజాలంతా సుఖ సంతోషలతో ఉండాలని అమ్మవారిని పూజించినట్లు తెలిపారు. ఉత్సవాలలో భాగంగా ఎనిమిదో రోజు అమ్మవారు భక్తులకు దుర్గాదేవిగా దర్శనమిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నాగభూషణంగౌడ్, ఆలయం నిర్వాహకులు నాగేశ్వర్‌రెడ్డి, తాటికొండ రమేశ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణ మండలంలో..

కృష్ణ, అక్టోబర్ 22: మండలంలో శరన్నవరాత్రోత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో పూజలందుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు, నాయకులు అధిక సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకొని కుంకుమార్చన. ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం మండపాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాధామహదేవ ప్ప, ఎంపీపీ పూరిమావెంకట్‌రెడ్డి పాటిల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజయ్‌పాటిల్, కృష్ణ, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

ఊట్కూర్, అక్టోబర్ 22: మండలకేంద్రంలోని ఈశ్వర్ మందిర్‌లో ప్రతిష్ఠించిన దుర్గామాతకు లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు ఎల్కోటి జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ఆలయాల్లో ప్రతిష్ఠించిన అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, కుంకుమార్చన చేశారు.కార్యక్రమంలో ఎంపీటీసీ హన్మంతు, లయన్స్ క్లబ్ సభ్యులు వసంతుకుమార్, శెట్టి వెంకటేశ్, భరత్, జయప్రకాశ్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

చండీహోమం

మక్తల్ అర్బన్, అక్టోబర్22: పట్టణంలోని కన్యకాపరమేశ్వరీ అలయంలో నవరాత్రోత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాసవీ మాతకు ఆర్యవైశ్య మహిళలు కుంకుమార్చణ చేసి పల్లకీ సేవ నిర్వహించారు. అనంతరం ఆలయంలో చండీ హోమం నిర్వహించారు. కార్యక్రమంలో కట్టా సురేశ్, శ్రీను, నరహరి, నరసయ్య, జగదీష్, విజయ్, మీరాబాయి, సుజాత, సరళ, లావణ్య, ప్రసన్న, త్రివేణి, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.